ఖమ్మం నేత్రనిధికి నేత్రదానం

పెనుబల్లి, ఫిబ్రవరి 18: పెనుబల్లి గ్రామానికి చెందిన ఈడా ఆచ్యుతరావు అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ సప్తగిరి వీఎం బంజర ఆధ్వర్యంలో మృతుడి నేత్రలను సేకరించి ఖమ్మం నేత్రనిధికి అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ సుంకర సత్యనారాయణ, శ్రీధరాల సుబ్బరావు, నాగేశ్వరరావు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

నేడు బొడ్రాయి మహోత్సవం

వైరాటౌన్, ఫిబ్రవరి 18: వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామంలో సోమవారం ఉదయం శ్రీఅభయాంజనేయ, విజయ శీతలామహాచక్ర(బొడ్రాయి), ముత్యాలమ్మ, తత్సరివార దేవతా, వాహన, శిలాధ్వజ, ఆలయ శిఖర మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు ఆదివానం ఒక ప్రకటనలో తెలిపారు.

నూతన దంపతులకు మంత్రుల ఆశీర్వాదం

నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, కోమటిరెడ్డి, ఎమ్మెల్యేలు

కల్లూరు, ఫిబ్రవరి 19: రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాదరెడ్డి కుమారుడు లోహిత్‌రెడ్డి, భవానీ దంపతుల వివాహ వేడుకకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య ఆదివారం హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వచనాలు అందించారు. వీరితో పాటు జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఆర్డీవో అశోక చక్రవర్తి, నాయకులు తుంబూరు దయాకర్‌రెడ్డి, పసుమర్తి చందర్‌రావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కార్యకర్తలు, అభిమానులు, పురప్రముఖులు అధిక సంఖ్యలో హాజరై ఆశీర్వదించారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

కూసుమంచి, ఫిబ్రవరి 18: మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్తు కోదాడ-నాయకన్‌గూడెం మధ్యలో హుజూర్‌నగర్‌కు చెందిన వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకున్నది. హుజూర్‌నగర్‌కు చెందిన గరిమెల్ల భిక్షం(49) బంధువులతో కలిసి మేడారం జాతరకు ఆదివారం తెల్లవారుజామున నాలుగు ద్విచక్ర వాహనాలపై వెళ్తుతుండగా కూసుమంచి మండలం ఈశ్వరమాధారం వద్దకు రాగానే భిక్షంకు ఛాతిలో నొప్పి రావడంతో పక్కన వాహనాన్ని నిలిపే లోపే చనిపోయాడు. భిక్షంకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ ఎన్నిక

నూతన కార్యదర్శి కృష్ణారావును సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘ

చింతకాని, ఫిబ్రవరి 18: ఆర్యవైశ్య సంఘం మండల నూతన కమిటీని ఆదివారం మండలంలోని కోదుమూరు జ్యోతి ఫంక్షన్ హాల్‌లో ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన చల్లా కృష్ణారావు, అధ్యక్షుడిగా నాగుబండి వెంకటనారాయణ, కోశాధికారిగా కొండా దుర్గాశంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం కోశాధికారి కాల్వ సుజాత మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ప్రత్యేక సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనమా వేణుగోపాలరావు, వాసుదేవరావు, జగన్నాధం, మృత్యుంజయరావు, రాధాకృష్ణమూర్తి, తేలుకుంట్ల శ్రీనివాసరావు, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్స్‌యింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **బానోత్ మీనాక్షి** W/o: **బాలాజీ, వయస్సు : 34**సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** పుతానితండ గ్రామము, రఘునాథపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా ఆళ్ళపాడు రెవెన్యూ రిజిస్ట్రార్ పరిధిలో సూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ జిల్లా, రఘునాథపాలెం మండల పరిధిలోని, తళ్ళపూడి రెవిన్యూ గ్రామ పరిధిలోని పుతానితండ గ్రామపంచాయితీ పరిధిలోని, పుతానితండ గ్రామకంఠం నందు గల ఆసిస్మెంట్ నెం. 85, H.No. 1-85, విస్తీర్ణము : 369.44 చ॥గ॥ చేత తత్సమానం 908-88చ॥మీ॥ **డాక్యుమెంట్ నెం. 275/2024** విస్తీర్ణము గల స్థలము అందులో నిర్మాణము కాబడి ఉన్న RCC Roof House నిర్మాణ వైశాల్యం : 682-00 చ॥అ॥, AC Sheet Roof House నిర్మాణ వైశాల్యం : 807-69చ॥అ॥, ACC Sheet Toilets నిర్మాణ వైశాల్యం: 48.56 చ॥అ॥ మరియు ఇందు గల శాసినిరీ, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్చర్స్ సహితముగా గల ఈ దాన స్థిరాస్తికి సరిహద్దులు:**తూర్పు:** గ్రామపంచాయితీ రోడ్డు, **పడమర :** గ్రామపంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** బానోత్ రమా గారి భాశీ స్థలము, **దక్షిణము :** బానోత్ రమా గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

వివాహిత ఆత్మహత్య

కూసుమంచి, ఫిబ్రవరి 18: ప్రేమించి పెళ్లి చేసుకున్న వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని గంగబండ తండాలో చోటుచేసుకున్నది. గంగబండతండా గ్రామ పంచాయతీ బోటిమీద తండాకు చెందిన వడ్త్యా కుష (21) గంగబండతండాకు చెందిన పవన్‌తో పెద్దలను ఒప్పించి 2022 మేలో ప్రేమ వివాహం చేసుకున్నారు. ఆదివారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. వీరికి ఆరు నెల పాప ఉంది. కుష తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్‌బీఐ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి పోటీలు

లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరెడ్డి

ఖమ్మం వ్యవసాయం, ఫిబ్రవరి 18: ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను పురస్కరించుకొని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లాస్థాయి పోటీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయిలో వ్యాసరచన, నినాదం, పోస్టర్ విభాగాల్లో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. వ్యాసరచన విభాగంలో 'నేను రాత్రికి రాత్రే మిలీనియర్‌గా మారితే ఆ డబ్బును ఎలా ఉపయోగిస్తాను' అనే అంశంపై 300 పదాలతో ఇంగ్లిష్, తెలుగు, హిందీ భాషల్లో రాయవచ్చన్నారు. నినాదం విభాగంలో పొదుపు, చక్రవడ్డీ యొక్క శక్తి అనే అంశంపై పోస్టర్ విభాగంలో డిజిటల్, సైబర్, పరిశుభ్రత అనే అంశంపై చేతితో గాని, డిజిటల్ రూపంలో వేయవచ్చన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. విద్యార్థి పేరు, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల, కళాశాల పేరు వయస్సు, ఫోన్‌నెంబర్ తప్పనిసరిగా దరఖాస్తులో పేర్కొనాలని సూచించారు. విజేతలకు బహుమతి, సర్టిఫికెట్ ప్రదానంతోపాటు, రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత పొందుతారన్నారు. ఈ నెల 22వ తేదీ సాయంత్రం 5గంటలలోగా జిల్లా లీడ్ బ్యాంకు ఆఫీసర్‌కు చేరే విధంగా పోస్టు లేదా ఈ మెయిల్ leedbank khammam @yahoo.com ద్వారా దరఖాస్తులు పంపించవచ్చన్నారు.

యూటీఎఫ్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 19: పట్టణంలోని జవహర్‌నగర్‌లో స్‌యూటీఎఫ్ నూతన భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మట్టా రాగమయి దంపతులు ఆదివారం శంకుస్థాపన చేశారు. విద్య, వైద్యం కోసం ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెంకటకిరణ్‌కు ఎమ్మెల్యే అభినందన

సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 19: టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించిన టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పోస్టు ఫలితాల్లో సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామానికి చెందిన మద్దెల మోహనరావు, సునీత దంపతుల కుమారుడు వెంకట్‌కిరణ్ ఖమ్మం జిల్లా ఎస్సీ విభాగంలో మొదటి ర్యాంకు జోన్-4లో, ఎస్సీ విభాగంలో మూడోవ ర్యాంకు సాధించారు. కిరణ్‌ను ఎమ్మెల్యే మట్టా రాగమయి శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు.

'చెత్తను తొలగించండి సారూ'

రామవరం, ఫిబ్రవరి 18 : మున్సిపాలిటీ పరిధిలోని గోధుమవాగు చప్టాపై పేరుకుపోయిన చెత్తను తొలగించాలని పలు కాలనీల వాసులు కోరుతున్నారు. నెలల తరబడి చెత్త ఉండడంతో నీళ్లు నిలిచి దోమలకు ఆవాసాలుగా మారి దుర్గంధం వెదజల్లుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోధుమవాగు చప్టాలోని పైపుల్లో చెత్త పేరుకొని ఎస్‌సీబీ నగర్, నందాతండా, బర్మాక్యాంప్, చుంచుపల్లి, విద్యానగర్ కాలనీవాసులకు ఇబ్బందిగా మారింది. ఈ సమస్యను తీర్చాలని కోరుతున్నారు.

సింగరేణి మనుగడ సంక్షేమమే లక్ష్యం

టేకులపల్లి, ఫిబ్రవరి 18 : సింగరేణి సంస్థ పరిరక్షణ మనుగడ కార్మికుల సంక్షేమమే లక్ష్యంతో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ పనిచేస్తుందని ఎండీ నజీర్ అహ్మద్ అన్నారు. ఆదివారం కోయగూడెం ఉపరితల గని పిట్ సమావేశంలో నజీర్ అహ్మద్ మాట్లాడుతూ.. నూతన భూగర్భ గనులు ఏర్పాటు చేయాలని, బొగ్గు బావులను వేలం వేయించే విధానానికి స్వస్తి పలికే విధంగా పాలకులపై ఒత్తిడి తెస్తామని, రాష్ట్ర ప్రభుత్వం తమ గుర్తింపు సంఘానికి సహకారించాలని కోరారు. కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గుగులోత్ కృష్ణ, గడ్డం అనంత శ్రీనివాస్, కాలే పుల్లయ్య, మహ్మద్ షబ్బీర్, సామల శ్రీనివాస్, రామకృష్ణచారి పాల్గొన్నారు.

కరాటే విద్యార్థులకు బెల్టులు ప్రదానం

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 18 : జిల్లా కుంగ్‌ఫూ, కరాటే అకాడమీలో శిక్షణ పొందిన విద్యార్థులకు ఆదివారం గ్రేడింగ్ ప్రమోషన్ టెస్టు నిర్వహించారు. అకాడమీ చీఫ్ కోచ్ నిహారిక ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం స్టేడియంలో కార్యక్రమం జరిగింది. పదిమంది విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందించారు. మాజీ అంతర్జాతీయ క్రీడాకారులు కాశీహుస్సేన్, తైక్వాండో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనిగాల మొగిలి, సీనియర్ మాస్టర్ ఆదినారాయణ, కే.శ్రీనివాస్ పాల్గొన్నారు.

గట్టుమల్లలో గిరిజన జాతర షురూ

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 18 : మండలంలోని గట్టుమల్ల గ్రామంలో కొలువుదీరిన సమ్మక్క- సారలమ్మ జాతర ఆదివారం ప్రారంభమైంది. మండల పరిసర ప్రాంతాల్లోని అనేక గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

మేడారం జాతర బస్సులు ప్రారంభం

పాల్వంచ, ఫిబ్రవచి 18 : మేడారం జాతరను పురస్కరించుకొని పాల్వంచ బస్టాండ్ నుంచి బస్సులను సామాజిక సేవా కార్యకర్త ఎడ్లపల్లి శ్రీనివాసరావు ఆదివారం ప్రారంభించారు. మధిర డిపో మేనేజర్ శంకర్ మాట్లాడుతూ పాల్వంచ నుంచి 45 బస్సులను మేడారం జాతరకు నడుపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మధిర డిపోకు చెందిన పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

'ఈడబ్ల్యూఎస్'ను ఉపయోగించుకోవాలి

రామవరం, ఫిబ్రవరి 18 : ఈ ఏడాది మే 5వ తేదీన జరగనున్న నీట్ 2024కు హాజరుకానున్న ముస్లిం విద్యార్థులు ఈడబ్ల్యూఎస్ కోటాలో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో 10శాతం రిజర్వేషన్ సౌకర్యం ఉన్నందున ముస్లిం విద్యార్థులు తమ ప్రాంతంలోని మీసేవా కేంద్రాల్లో ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని, తద్వారా ఎంబీబీఎస్, డెంటల్, ఆయుష్, బీవీఎస్సీ, ఏహెచ్ సీట్లలో రిజర్వేషన్ పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 8520860785 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

ఆర్యవైశ్య మహాసభ పట్టణ కమిటీ ఎన్నిక

కొత్తగూడెం అర్బన్, ఫిబ్రవరి 18 : జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో ఆదివారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నిక జరిగింది. 2024, 2025 రెండు సంవత్సరాలకు గాను అధ్యక్షుడిగా దారా నగేశ్‌ను ఎన్నుకున్నారు. ఆయనకు రేపాక డి.మనోహర్ మద్దతు పలుకగా అట్టి అభ్యర్థిని మిట్టపల్లి పాండురంగారావు బలపర్చారు. కార్యక్రమంలో పల్లపోతు సాయిబాబా, రమేశ్, చారుగుండ్ల శ్రీమన్నారాయణ, కొదుమూరు సత్యనారాయణ, వందనపు రామారావు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

జూలూరుపాడు, ఫిబ్రవరి 18 : అటవీశాఖ ఆధ్వర్యంలో చేడుతున్న ప్లాంటేషన్ పనులు చేయడానికి పక్క రాష్ట్రం నుంచి వచ్చిన కూలీ అదృశ్యంకావడంతో అటవీశాఖాధికారుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు ఆదివారం అదృశ్యం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం, దంతలమామిడి గ్రామానికి చెందిన వంతెన మహాదేవ్ ఈ నెల 10న అదే గ్రామానికి చెందిన మరికొందరితో కలిసి మండల పరిధిలోని సూరారం గ్రామ సమీపంలోని ఫారెస్ట్‌లో ప్లాంటేషన్ పనులు చేసేందుకు వచ్చారు. అదేరోజు సాయంత్రం ఎవరికీ చెప్పకుండా మహాదేవ్ వెళ్లి పోయాడు. తిరిగి ఇంటికి వెళ్తాడేమో అని కొన్ని రోజులు నిరీక్షించినా అతడి ఆచూకీ లభించలేదు. దీంతో ప్లాంటేషన్ మానేజర్ టీ రాజేంద్రకుమార్ ఫిర్యాదు మేరకు ఎస్సై జీవన్‌రాజు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బహుజన చైతన్య శిక్షణా తరగతులు

పాల్వంచ, ఫిబ్రవరి 18: పాల్వంచ పట్టణం సిద్దార్థ పాఠశాలలో మూల్‌నివాసి కర్మచారి కల్యాణ్ మహాసంఘ్ వారు బహుజనులను చైతన్యపర్చేందుకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎంకేకేఎం కేంద్ర కమిటీ మెంబర్ డాక్టర్ శేషగిరిరావు, బహుజన విజ్ఞాన వేదిక కన్వీనర్ శనగ వెంకటేశ్వర్లు, బహుజన ఐక్య వేదిక కన్వీనర్ బరగడి దేవదానం, నబీ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

మండాలపాడు ఉపసర్పంచ్‌కు పరామర్శ

ఉపసర్పంచ్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

పెనుబల్లి, ఫిబ్రవరి 18: మండలంలోని మండాలపాడు ఉపసర్పంచ్ నాగుల్ రాఘవులు గుండెకు సంబంధించిన శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆదివారం రాఘవులును పరామర్శించారు.

అప్పిరెడ్డికి మాజీ ఎమ్మెల్యే నివాళి

వేంసూరు, ఫిబ్రవరి18: మండలంలోని అమ్మపాలెం గ్రామ పంచాయతీ సత్యనారాయణపురం గ్రామానికి చెందిన దుగ్గి అప్పిరెడ్డి(85) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆయన భౌతికకాయానికి సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళి అర్పించిన వారిలో గొర్ల రామ్మోహన్‌రెడ్డి, కొణిజర్ల వెంకటేశ్వరరావు, బీజేపీ నాయకులు భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, భాస్కర్, వీరంరాజు, పాల నాగసురేందర్‌రెడ్డి, భాస్కర్‌రావు, చంద్రమోహన్‌రెడ్డి, రఘునాథరెడ్డి, కృష్ణ ఉన్నారు.

పోరాటాలకు స్ఫూర్తిదాత కృష్ణయ్య

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని, నాయకులు

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 18: కమ్యునిష్టుగా తుదిశ్వాస వరకు బడుగు,బలహీన వర్గాల కోసం పనిచేసిన ధన్యజీవి హనుమంతు కృష్ణయ్య అని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని కామంచికల్ గ్రామంలో కృష్ణయ్య వర్ధంతిని ఆదివారం జరిపారు. తొలుత కృష్ణయ్య స్మారక స్థూపం వద్ద నాయకులు నివాళి అర్పించి అరుణపతాకం ఆవిష్కరించారు. కూనంనేని మాట్లాడుతూ పాత ఖమ్మం తాలుకాలో బలమైన కమ్యునిష్టు నిర్మాణానికి కృష్ణయ్య విశేష కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, మహ్మద్ మౌలానా, సిద్దినేని కరుణాకర్, పుచ్చకాయల కమలాకర్, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అభ్యాసనలో వీడ్కోలు వేడుకలు

విద్యార్థులతో అభ్యాసన డైరెక్టర్స్ నాగేంద్రకుమార్, రాంప్రసాద్

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 18 : నగరంలోని అభ్యాసన సీబీఎస్ఈ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, గొల్లపూడి రాంప్రసాద్, చైతన్యకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు అత్యధిక మార్కులతో పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చాలని, భవిష్యత్‌లో ఉన్నతస్థానాలు అధిరోహించాలని కోరారు. విద్యార్థుల నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ఏజీఎం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గీతాంజలిలో స్పోర్ట్స్ డే..

విద్యార్థులతో పాఠశాల డైరెక్టర్స్

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 18 : నగరంలోని గీతాంజలి పాఠశాలలో స్పోర్ట్స్ డే వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ టీ అరుణ్ టాస్ వేసి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు చదువులో ఒక భాగమని, ఆటలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. మూడ్రోజులపాటు పలురకాల క్రీడాపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు తాండ్ర వెంకట అప్పారావు, టీ పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 18 : మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదివానం కొత్తగూడెంలో వెలుగుచూసింది. కొత్తగూడెం పట్టణంలోని మధురబస్తీకి చెందిన ఎర్ర శ్రీనివాస్(40) ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శ్రీనివాస్ కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాడు. ఈ నేపథ్యంలోనే తీవ్ర మనస్తాపానికి గురైన శ్రీనివాస్ శనివారం అర్ధరాత్రి పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, **DHASYAM MEHER KRANTHI** CHANGED MY NAME AS **CHAGANTI MEHER KRANTHI** W/O. DHASYAM MADHU BABU R/O. Q.NO. ADE-58, C COLONY, KTPS, PALVANCHA-507115, BK DIST.
Kmm

PLOT FOR SALE

★**Sunrise Infra** హైదరాబాద్-విజయవాడ హైవే సూర్యాపేట DTCP & Rera అప్రూవ్డ్ ప్లాట్లు @ 6,500/- to 8,500/-. 80% బ్యాంక్ లోన్. Ph: 9912005950.
NT-138

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

WANTED

★**హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్** నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ప్రతి రోజూ ఈత కొట్టాలి

స్విమ్మర్స్‌ను సన్మానిస్తున్న సభ్యులు

వైరాటౌన్, ఫిబ్రవరి 18: ప్రతిరోజు ఈత కొట్టాలని, దాని వల్ల అధిక బరువు, కండరాల బలహీనత, రోగ నిరోధకశక్తి పెరుగుతుందని స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఆదివానం పలువురు స్విమ్మర్స్‌ను సన్మానించారు. కార్యక్రమంలో షేక్ పాషా, షేక్ అక్బర్, స్విమ్మింగ్ అసోసియేషన్ సభ్యులు కారుకొండ శ్రీను, ఏలూరు రాంబాబు, రాచబండి నాగరాజు, కంకణాల అర్జున్ రావు, నారాయణ, శ్రీరంగం సంపత్, కృష్ణ, సతీశ్ పాల్గొన్నారు.

వీరరాఘవుల స్వామి ఆలయ వార్షికోత్సవం

తాళ్లపెంటలో పూజలు చేస్తున్న భక్తులు

పెనుబల్లి, ఫిబ్రవరి 18: మండలంలోని తాళ్లపెంటలోని వీరరాఘవుల స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం జరిగాయి. తొలుత ప్రత్యేక పూజలు, హోమాలు జరిపారు. వీరరాఘవుల స్వామి నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగింది. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

జిల్లా టాలెంట్ టెస్టులో మర్లపాడు విద్యార్థుల ప్రతిభ

నగదు బహుమతి అందుకుంటున్న విద్యార్థి రామ్మోహన్‌రెడ్డి

మధిరరూరల్, ఫిబ్రవరి 18: పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు, జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఖమ్మంలోని ప్రభుత్వ రిక్కా బజార్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జిల్లాస్థాయి టాలెంట్ టెస్టు నిర్వహించారు. మండలంలోని మర్లపాడు జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి లక్కిరెడ్డి రామ్మోహన్‌రెడ్డి ప్రథమ బహుమతి సాధించి రూ.10 వేలు నగదు, తృతీయ స్థానాన్ని మహదేవపురం జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి పోరల్ల నందిని సాధించి రూ.3 వేల నగదు బహుమతిని అందుకుంది. వీరిని హెచ్‌ఎం భీమరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

నేలకొండపల్లి వైద్యశిబిరం

మాట్లాడుతున్న వైద్యులు కొల్లు అనుదీప్

కూసుమంచి (నేలకొండపల్లి), ఫిబ్రవరి 18: నేలకొండపల్లిలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 450 మందికి వైద్యులు కొల్లు అనుదీప్, గుడిపుడి రాజేశ్, పేర్ల హర్ష, మేదరమట్ల అనీల